# వినిపించని కథ వినిపించు

## కబీరు కవిత్వం-కాలం

పురుషోత్తమ్ అగ్రవాల్

తెలుగు సేత
ఆర్. సుమన్‌లత

ఎమెస్కో

# విషయ సూచిక


భూమిక 1

*అధ్యాయం 1*

'కలి పేరున్న కబీరు లేకపోతే' - జిజ్ఞాసలు-సమస్యలు 17

*అధ్యాయం 2*

'సంతో, జాగత్ నీంద్ న కీజై'

దేశీయ ఆధునికత - భక్తిలోకవృత్తం 86

*అధ్యాయం 3*

కాసీ బసై జులాహా ఏక్ 207

*అధ్యాయం 4*

'సాత్ సమంద్ కీ మసి కరౌ' రచన-ఉపరచనలు 279

*అధ్యాయం 5*

కులం-గిలం 322

*అధ్యాయం 6*

'హద్ బేహద్ దోవూ తజై': కబీరు సాధన 422

*అధ్యాయం 7*

'భగతి నారదీ మగన్ సరీరా': భక్తి అంటే భాగస్వామ్యం 459

*అధ్యాయం 8*

'బాలం ఆవ్ హమారే గేహ్ రే...' కబీరు స్త్రీరూపం 481

అధ్యాయం *9*

‘కామ్ మిలావే రామ్ కూం...’

శాశ్వతస్త్రీత్వం–కబీరు ప్రేమ 499

అధ్యాయం *10*

కబీరు కవిత్వం 524

పరిశిష్టం : ‘కబీరు కవితా సంకలనం’ 561

అధ్యాయం 1

# 'కలి పేరున్న కబీరు లేకపోతే' - జిజ్ఞాసలు-సమస్యలు

1. ఆందోళన, జిజ్ఞాస, యాత్ర: కబీరుతో నా అనుబంధం
2. పరిశోధన, దేశభాషల మూలం – రాజు గైడ్ ఉదంతం
3. ఆధునికత: స్థానికులు (పేరున) వలసవాదులు
4. మానవీయ చైతన్యభాగస్వామ్యపు స్వప్నం
5. 'జన్ కబీర్ కా సిఖరి ఘర్' : ఫాంటసీ, స్వప్నలోకం, మతేతర ఆధ్యాత్మికత
6. రచన – ఉపరచన: పక్కన పెట్టిన స్వరమా లేక అందరూ ఆదరించే స్వరమా?
7. కలియుగం పేరిట కలియుగం: వ్యాపారవర్గం– భక్తి సార్వజనిక క్షేత్రం
8. శాస్త్రోక్తం కావ్యోక్తం: భక్తి అంటే భాగస్వామ్యం
9. 'కామ్ మిలావే రామ్ కూం': స్త్రీ రూపధారణ చేసిన కబీరు
10. కబీరు కవిత్వం – విమర్శకుల సంకోచం

## 1. కబీరుతో నా అనుబంధం

కబీరును గురించి అధ్యయనం చెయ్యడంలోని సమస్యలను లోతుగా పరిశీలిస్తే అవి నిజానికి భక్తి–సంవేదన భారతీయ సాంస్కృతిక చరిత్రకు సంబంధించిన సమస్యలు కూడా అని మనకు అర్థమవుతుంది. ఈ అధ్యాయంలో ఆ సమస్యలనూ, వాటిని అధ్యయనం చేసేటప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించటానికి ప్రయత్నించాను. నేను మీకు ఈ గ్రంథంలో లేవనెత్తిన సందేహాలతో బాటు, వాటికి తగిన సమాధానాలను కూడా అందిస్తాను.

భారతదేశమే కాదు, యూరోపేతర దేశాల గతాన్ని, వర్తమానాన్ని అర్థం చేసుకునే మార్గంలో ఎదురయ్యే అన్నిటికన్నా పెద్దఇబ్బంది– వారిలో చైతన్యాన్ని కలిగించడం. కొంతమంది దృష్టిలో ఆంగ్లేయుల సామ్రాజ్య స్థాపనకు ముందు భారతదేశం భూలోక స్వర్గంగా భావించబడేది. మన సమస్యలన్నీ విదేశీయులు ప్రసాదించినవే!

తమంతట తాము సమస్యలను సృష్టించుకునే చిన్నపాటి శక్తినే భగవంతుడు భారతీయులకు ఇవ్వనప్పుడు, వాటి పరిష్కారాలను గురించి వారంతట వారు యోచించగలగడం అన్న ప్రశ్నే లేదు.

మరో వంక ఆంగ్లేయుల రాజ్యం ఏర్పడడం వల్లనే ముక్తి, ప్రగతి, ఆధునికత వంటి లక్షణాలు సమకూరాయని, లేకపోతే వారిదృష్టిలో ఆనాటి భారతదేశంలో సంఘం మంచుగడ్డలాగ ఉండేదని వారి ప్రగాఢవిశ్వాసం. ఆంగ్లేయుల పరిపాలనకు ముందు భారతీయప్రజాజీవనంలో అత్యాచారాలు, మూఢాచారాలను గుడ్డిగా అనుసరించడం మినహా ఏం ఉండేది కాదని గాఢంగా విశ్వసించే వారూ ఉన్నారు.

పరస్పర విరుద్ధంగా కనిపించే ఈ అభిప్రాయాలు రెండూ కూడా నిజానికి ఒకేచోట మనకు కానవస్తాయి. భారతీయ సమాజాన్ని 'వలసవాదుల జ్ఞానకాండ' అనే కళ్లద్దాలతో చూడటం వల్ల, ఆనాటి సమాజాన్ని గురించి యథార్థమైన నిస్వార్థమైన అవగాహన కలగదు. అంతేకాదు, ఆనాటి సమాజంలో ప్రచారంలో ఉన్న విషయాలలో కలగచేసుకుని, వాటిని విధ్వంసం చెయ్యడానికి బలమైన ప్రయత్నాలు కూడా జరుగుతూ ఉండేవని మనకు అవగతమవుతుంది. ఈ కలగచేసుకోవడం వెనుక యూరోపీయుల అహం, సామ్రాజ్యవాదుల క్రౌర్యం దాగి ఉన్నాయి.

దేశభాషల మూలాలను లోతుగా పరిశీలించడం, ఆనాటి సామాజిక స్వరూపం గురించి తెలుసుకుంటే తప్ప కబీరుకాలం గురించి అవగాహన చేసుకోలేము.

కబీరును అధ్యయనం చెయ్యడానికి ఒక వంక స్థానికుల ఆలోచనాస్రవంతిని, మరో వంక వలసవాదుల జోక్యాన్ని కూడా తెలుసుకోవడం తప్పనిసరి అన్న భావం నాకు బలంగా ఏర్పడింది. ఇదేదో హఠాత్తుగా భగవంతుడు ప్రత్యక్షమయి దర్శనం ఇచ్చినట్లుకాక, నిరంతరం నడుస్తున్న జిజ్ఞాసయాత్రలో కలిగిన అనుభవం. కబీరుతో నాకున్న సంబంధం ఏమిటన్న అవగాహన కూడా ఈ ప్రయాణంలోనే కలిగింది.

నవల్‌దాసును కలవడం అన్నది ఈ యాత్రలో చెప్పుకోదగ్గ మలుపు. పదేళ్లు గడిచాయి. 99 డిశంబరులో నవల్‌దాసును కలవడం జరిగింది. వ్యవసాయం ఆయన

వృత్తి. ఈయన కబీరు పంథ్‌లో 'పారఖ్‌మార్గ్'ను అనుసరించేవాడు. ఆయనకు ఇంగ్లీషు-సంస్కృతం రెండూ రావు. కేవలం హిందీ చదవగలడు. అంతే! చదువుకున్న వారి మాటల్లో ఆయన నిరక్షరాస్యుడే! సరిగ్గా అలనాటి జ్ఞాని-కబీరును చదువుకున్న వారంతా నిరక్షరాస్యుడనే అంటూ వచ్చినట్లే! నవల్‌దాసు కబీరు రచనలకు ఇస్తున్న వివరణ వింటూ ఉంటే, 'అరే! ఈయన చిన్నతనంలో నాకు అనిపించిన విధంగానే చెప్తున్నారే!' అన్న భావం కలిగింది. ఆ రోజుల్లో, అంటే సహజబోధ రకరకాల శాస్త్ర-జ్ఞానం, విమర్శల ఆచ్ఛాదనలతో కప్పబడనప్పుడు- "ఏదైతే ఉందో, లోపల-బయట, ప్రపంచమంతటా కూడా ఒక అఖండమే విస్తరించి ఉంది. ఈ అనాది- అనంత జగత్తును మించి/జగత్తుకు ఆవల మరే పరమాత్మ ఉండగలడు? అసలు ఎక్కడ ఉండగలడు? అన్న భావం కలిగేది.

కబీరు కాలంనాటి ఉదంతం కూడా ఆ సందర్భంలో గుర్తొచ్చింది. సర్వజిత్ అనే పండితుడు కబీరును శాస్త్రార్థంలో ఓడించటానికి కాశీ వచ్చాడు. ఒక ఎద్దుపైన బోలెడు గ్రంథాలరూపంలో తన జ్ఞానాన్ని కూడా వెంట మోసుకువచ్చాడు. కబీరు కూతురు కమాలీనే కబీరు ఇంటికి పోయే మార్గం అడిగాడు. ఇంటికి తోవ చూపిస్తూ కమాలి వ్యంగ్యంగా ఇలా అంది- "జన్ కబీర్ కా సిఖరి ఘర్, బాట్ సలైలీ గైల్, పాఁవ్ న టికే పిపీల్‌కా, లోగన్ లాదే బైల్!"

'సలీలీగైల్' అంటే జారుడు తోవ. నిజమే! కమాలి చాలా బాగా గుర్తు చేసింది. చీమక్కూడా కాలు జారే మార్గంలో, అహంకారాన్ని ఎద్దుపైన వేసుకుని వెళ్లడానికి సిద్ధపడే, ఇటువంటి జ్ఞానులకు, కబీరుదాసు ఇంటికి చేర్చే నిర్భయమైన అంతరంగ-బహిరమైన అనుభవం' అనేది జారుడు తోవే! ఎవరయితే జ్ఞానాన్ని తన చుట్టుపక్కల ప్రపంచంతో, అంతరంగంలో, బాల్యంలో జోడించుకోగలుగుతారో, ఎవరయితే ఆత్మను గురించి కూడా కాస్తంత గ్రహించ కలిగి ఉంటారో, అటువంటి వారికి, కబీరు ఇల్లే కాదు, అతని రాముడి నివాసం కూడా సులభంగానే లభ్యమవుతుంది- "సహజ్ సుభాయ్ మిలే రామ్ రాయీ!"

భక్త నవల్‌దాసు అంటారు, "నేను వారి వాణిని మాటల్లో వ్యక్తం చేస్తున్నా"నని. సర్వవ్యాపియైన అఖండ చైతన్యం గురించి తెలుసుకోవడం మానవమాత్రుని సహజజ్ఞానమై వుంది. తెలుసుకోవటమే! జీవుడే చైతన్యం. ఆ చైతన్యమే బ్రహ్మాండమంతటా వ్యాపించి ఉంది. దీనిని అర్థం చేసుకునేందుకు ఎక్కడో 'బయట'కు పోవలసిన అవసరం లేదు. దీనిని వెల్లడి చేయడానికి పరబ్రహ్మ, పరమేశ్వరుడు,